## ఓమ్ సంస్థపై ఇడి దాడులు: కేసు నమోదు

300 కోట్ల విదేశీ నిధులు దారి మళ్లించినట్లు గుర్తింపు




02


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: బుధవారం, 26 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 82, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ

ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ



02

# ప్రమాదంలో... యువత భవిష్యత్తు

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై మోడీ మౌనం పట్ల రేవంత్ ఆగ్రహం




- నీట్ లీకేజీల దర్యాప్తుకు సిబిఐ విచారణ సరిపోదు
- సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి
- పరీక్షల నిర్వహణలో కేంద్రం విఫలం
- పోచారంను కాంగ్రెస్ పెద్దలకు పరిచయం చేసిన రేవంత్
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే
- రేవంత్ వెంట క్యూ లైన్‌లో మరో నేత పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం
- ఢిల్లీలో కేంద్ర మంత్రులు కాంగ్రెస్ నేతలతో బిజీగా ముఖ్యమంత్రి రేవంత్




**న్యూఢిల్లీ జూన్ 25(నిఘా న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తు న్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మిగతా2లో..

## జై పాలస్తీనా..!

- లోక్ సభలో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ నినాదం
- హమాస్ తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనా
- రికార్డుల నుండి తొలగిస్తామన్న ప్యానల్ స్పీకర్



**న్యూఢిల్లీ జూన్ 25(నిఘా న్యూస్):** పార్లమెంట్‌లో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సోమవారం నాడు కొందరు ఎంపీలు లోక్‌సభలో ప్రమాణం చేశారు. మంగళవారం సైతం ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగించారు. ఈ క్రమంలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం దుమారం రేపింది. అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే అసదుద్దీన్ ఒవైసీ వివాదాస్పద నినాదాలు చేశారు. ప్రమాణం పూర్తి చేస్తూ చివర్లో జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అని అసదుద్దీన్ నినాదాలు చేశారు. అసదుద్దీన్ జై పాలస్తీనా అనడంపై అధికార పక్ష నేతలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ పై యుద్ధంలో హమాస్‌తో మిగతా2లో..

## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు
- ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
- రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు



**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు మిగతా2లో..

## డ్రగ్స్ విష ప్రయోగంతో సమానం

- డ్రగ్స్ నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు
- జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి




**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ మిగతా2లో..

## రౌడీయిజం చేస్తే... వారికి అదే చివరి రోజు


- మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పంలోనే పుడతా
- ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధికి నమూనాగా మార్చేస్తా
- విమానాశ్రయం కూడా ఏర్పాటు చేస్తా
- కుప్పం పర్యటనలో సిఎం చంద్రబాబు

**చిత్తూరు జూన్ 25(నిఘా న్యూస్):** కుప్పం ప్రజలు ఎప్పుడూ తనపై నమ్మకం ఉంచారని, మరో జన్మంటూ ఉంటే కుప్పంలోనే జన్మిస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా కుప్పంలో రౌడీయిజం చేస్తే. అదే వారికి చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. కేబినెట్లో 8మందికి కొత్తవారికి అవకాశం కల్పించామని కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తన సొంత నియోజకవర్గం కప్పంలో ఇది తొలిపర్యటన. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. గాలేరు నగరి, హంద్రీనీవా మిగతా2లో..



## తొందరపడి పార్టీ మారకండి

- ఎమ్మెల్యేలతో కెసిఆర్ లంచ్
- ప్రతిరోజూ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో భేటీ



**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని మిగతా2లో..

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి..!

- 300 కోట్లు అక్రమంగా సంపాదించిన ఎమ్మెల్యే
- ఇడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న నేపథ్యం
- సిఎం రేవంత్ వెంట ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే



**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** బీఆర్ఎస్‌కు వరుసగా షాకులవిరీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా లేటెస్ట్ గా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ మిగతా2లో..

## 50ఏళ్లలో తొలిసారి... స్పీకర్ పదవికి ఎన్నిక

- ఎన్డీయే తరపున ఓం బిర్లా నామినేషన్
- కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్



**న్యూఢిల్లీ జూన్ 25 (నిఘా న్యూస్):** 18వ లోక్‌సభ స్పీకర్ ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఎప్పటిలాగే సభాపతి పదవిని ఏకగ్రీవం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నించినా విపక్షాలతో ఏకాభిప్రాయం మిగతా2లో..

## చచ్చేదాకా కొట్టండి అన్న స్పీకర్

- ఆయన వీడియోలు ఇటీవలే వెలుగు చూసాయన్న జగన్
- ప్రతిపక్ష హెూదా ఇవ్వండని స్పీకర్ కు జగన్ విజ్ఞప్తి
- అప్పుడే సభలో గళమెత్తే అవకాశం
- స్పీకర్ అయ్యన్నకు జగన్ సంచలన లేఖ



**అమరావతి జూన్ 25(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడుకి మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సంచలన లేఖ రాశారు. మంత్రుల తర్వాత తనతో ప్రమాణస్వీకారం అసెంబ్లీ పద్ధతులకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడి హెూదా ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టు ఉన్నారని జగన్ అన్నారు. విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని మిగతా2లో..

## అలకపానుపు దిగిన జీవన్ రెడ్డి

- బుజ్జగించిన కాంగ్రెస్ మంత్రులు
- మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం
- జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు
- రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి

02



## జై పాలస్తీనా..!




(మొదటిపేజీ తరువాయి)

ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనాకు భారత ఎంపీ ఎలా మద్దతు ఇస్తారని బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనిపై స్పందించిన స్పీకర్ ఆ పదాలను రికార్డ్స్ నుంచి తొలగిస్తామని చెప్పారు. ఎవరైనా వివాదాస్పద నినాదాలు చేస్తే వాటిని రికార్డ్స్ నుంచి తొలగిస్తారు. అసదుద్దీన్ వాడిన వివాదాస్పద పదాల్ని లోక్ సభ రికార్డ్స్ లో నుంచి తొలగించే అవకాశం ఉంది. ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఎంపీలు గడ్డం వంశీ కృష్ణ, ధర్మపురి అరవింద్, రఘునందనరావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఇక సురేశ్ షెట్కర్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘువీర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ఇక హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఉర్దూలో ప్రమాణం చేశారు. జై సమ్మక్క సారలమ్మ అని ఈటల రాజేందర్ నినాదం చేసారు. జై లక్ష్మీ నర్సింహ స్వామి అని నినదించిన కిరణ్‌కుమార్ రెడ్డి.

జై భద్రకాళి అని నినాదం చేసిన కడియం కావ్య. . జై తుల్జా భవాని అన్న బలరాం నాయక్,. జై భీం అని నినదించిన ఎంపీలు మల్లురవి, కావ్య, రఘురాంరెడ్డి. కాగా నిబంధనలు పరిశీలించి రికార్డుల నుంచి తొలగించే విషయాన్ని పరిశీలిస్తానని సభాపతి స్థానంలో రాధామోహన్ సింగ్ సభ్యులకు సర్దిచెప్పారు. నిబంధనల ప్రకారం వ్యవహరిస్తానని ఆయన తెలిపారు.

## వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ



### ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ

**న్యూఢిల్లీ జూన్ 25(నిఘా న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు. అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్య నాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

## తొందరపడి పార్టీ మారకండి



(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏవిరీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హావిరీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

## కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి..!

(మొదటిపేజీ తరువాయి)

చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి ఇండ్లు, ఆఫీసుల్లో ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దాడులుచేశారు. అక్రమ మైనింగ్‌తో రూ.300 కోట్లు కూడబెట్టారని గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో చెల్లించాల్సిన మరో రూ. 39.08 కోట్లు ఎగవేసినట్టు వెల్లడించారు.

# ప్రమాదంలో... యువత భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)



ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం.

తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

# రౌడీయిజం చేస్తే... వారికి అదే చివరి రోజు

(మొదటిపేజీ తరువాయి)



ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం కుప్పం బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కుప్పంను అభివృద్ధికి నమూనాగా తయారు చేస్తానని హావిరీ ఇచ్చారు. ఈ నియోజకవర్గానికి ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా ఒక్కో గ్రామానికి రూ. 10కోట్లు అభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికలు ఎంతో చారిత్రాత్మకం అని వివరించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కేబినెట్లో కొత్తవారికి ఎక్కువగా అవకాశం ఇచ్చామన్నారు. అలాగే 8మంది బీసీలకు కేబినెట్లో చోటు కల్పించామని చెప్పారు. కుప్పంలో హంద్రీనీవా నీటితో చెరువులన్నీ నింపుతామన్నారు. వైసీపీకి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ రైతులపై లేదని విమర్శించారు. త్వరలోనే కుప్పంకు విమానాశ్రయం తీసుకు వస్తామన్నారు. అంతకు ముందు శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి, జల్లిగాని పల్లి దగ్గర హంద్రీ నీవా కాలువ పనులు చంద్రబాబు పరిశీలించారు. హంద్రీ నీవా కాలువ స్థితిగతులపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. ఇంకా చేపట్టాల్సిన పనులు, పూర్తి కావాల్సిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతిపురం మండలం శివపురంలో తన సొంత ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు చంద్రబాబు. 2 ఏళ్ల క్రితం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. 2.1 ఎకరాల స్థలంలో ఈ ఇంటి నిర్మాణం కొనసాగుతోంది. నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏపీ సీఎం. ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిననంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు.

# డ్రగ్స్ విష ప్రయోగంతో సమానం

(మొదటిపేజీ తరువాయి)



నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్ 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వీరీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించ కుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా వీరీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది.

## ఓమ్ సంస్థపై ఇడి దాడులు: కేసు నమోదు

### 300 కోట్ల విదేశీ నిధులు దారి మళ్లించినట్లు గుర్తింపు




**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** విదేశాల నుంచి వచ్చిన విరాళాలు పక్కదారి పట్టించిన వ్యవహారంలో సోదాలు జరిపిన ఈడీ. ఆపరేషన్ మొబిలిటి(ఓమ్)పై మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసింది. తెలంగాణ సీఐడీలో నమోదైన కేసు ఆధారంగా మరో కేసు నమోదు చేసిన ఈడీ అధికారులు మొత్తం11చోట్ల సోదాలు నిర్వహించారు. ఓమ్ సహా ఇతర సంస్థల పేరుతో విదేశాలకు చెందిన దాతల నుంచి రూ.300 కోట్లు సేకరించినట్లు ఈడీ పేర్కొంది. యూఎస్, కెనడా, యూకే, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, డెన్మార్క్, జర్మనీ, బ్రెజిల్, ఫిన్‌లాండ్, ఐర్లాండ్, మలేసియా, రుమేనియా, సింగపూర్, నార్వే సహా పలు దేశాల నుంచి నిధులు సేకరించినట్టు తెలిపింది. తాము నిర్వహిస్తోన్న సుమారు 100 పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, అనాథ పిల్లలకు సౌకర్యాలు కల్పిస్తామని ఈ విరాళాలు సేకరించినట్టు గుర్తించారు. విరాళాలను పక్కదారి పట్టించిన సదరు సంస్థ.. పాఠశాలల్లోని విద్యార్థుల వద్ద రూ.వెయ్యి నుంచి ఐదు వేల వరకు వసూలు చేస్తున్నట్టు సీఐడీ అధికారులు గతంలో గుర్తించారు. విరాళాల ద్వారా ఓమ్ సంస్థ తెలంగాణ, గోవా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రలో ఆస్తులు కొనుగోలు చేసినట్టు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. హైదరాబాద్‌లో 11 చోట్ల రెండ్రోజుల పాటు సోదాలు చేసిన ఈడీ అధికారులు ఆస్తులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు, బినామీ కంపెనీల లావాదేవీల వివరాలు, డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## చచ్చేదాకా కొట్టండి అన్న స్పీకర్

(మొదటిపేజీ తరువాయి)



ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10 శాతం సీట్లు ఉండాలని చట్టంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. పార్లమెంటులో కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ ఈ నిబంధన పాటించలేదన్నారు. అధికారకూటమి, స్పీకర్ ఇప్పటికే నాపట్ల శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నారని లేఖలో జగన్ పేర్కొన్నారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన మాటలు వీడియోల ద్వారా బయటపడ్డా యని, ఇలాంటి నేపథ్యంలో అసెంబ్లీలో గొంతు విప్పే పరిస్థితులు కనిపించడంలేదని అన్నారు. ప్రతిపక్ష హోదాతోనే ప్రజా సమస్యలను బలంగా వినిపించే అవకాశం ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ హోదాతో సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధమైన భాగస్వామ్యం లభిస్తుందని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడిని జగన్ అభ్యర్థించారు.

## అలకపానుపు దిగిన జీవన్ రెడ్డి

### బుజ్జగించిన కాంగ్రెస్ మంత్రులు
### మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం
### జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు
### రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి



**హైదరాబాద్ జూన్ 25(నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత వీరీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది వీరీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశబుూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హావిరీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే. తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాట మాత్రంగా నైనా సంప్రదించ కుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవ పరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలు పంచుకున్నారు.

# 50ఏళ్లలో తొలిసారి... స్పీకర్ పదవికి ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)



కుదరలేదు.డిప్యూటీ స్పీకర్ పదవి దక్కక పోవడంతో సభాపతి స్థానానికి ఇండియా కూటమి పోటీపడుతోంది. దాదాపు 50ఏళ్ల తర్వాత స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుండటం మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. ఈ స్థానం కోసం ఎన్డీయే తరఫున ఓం బిర్లా నామినేషన్ వేయగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ బరిలో నిలిచారు. వాస్తవానికి సభాపతి పదవిని అధికార పక్షం, ఉప సభాపతి పదవిని విపక్షం చేపట్టడం ఆనవాయితీగా వస్తుండగా గత హయాంలో డిప్యూటీ స్పీకర్ లేకుండానే సభలు నడిచాయి. అయితే, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలతో దిగువ సభలో తమ బలాన్ని పెంచుకున్న ప్రతిపక్షాలు ఈసారి ఉప సభాపతి పదవికి పట్టుబట్టాయి. స్పీకర్ పదవి అధికార పక్షం తీసుకుంటే డిప్యూటీ స్థానాన్నితమకు ఇవ్వాలని డిమాండ్ చేశాయి. లేదంటే సభాపతి పదవికి తాము అభ్యర్థిని నిలబెడతామని హెచ్చరించాయి.

ఈ క్రమంలోనే కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను భాజపా రంగంలోకి దించింది. ఈ ఉదయం నుంచి ఆయన మల్లికార్జున్ ఖర్గే, ఎంకే స్టాలిన్ సహా పలువురు ఇండియా కూటమి నేతలతో వరుస చర్చలు జరిపారు. స్పీకర్ పదవి ఏకగ్రీవమయ్యే సంప్రదాయాన్ని కొనసాగిద్దామని, అందుకు సహకరించాలని కోరారు. ఇందుకు ప్రతిపక్షాలు అంగీకరించిన ప్పటికీ.. ఉప సభాపతి పదవి కావాలన్న డిమాండ్ మళ్లీ ముందుంచాయి. కానీ, దీనికి ఎన్డీయే సర్కారు సమ్మతించలేదు. దీంతో ప్రతిపక్షాలు పోటీకి దిగాయి. నామినేషన్ గడువు ముగియడానికి కేవలం కొన్ని నిమిషాల ముందు ఎన్డీయే, ఇండియా కూటమి అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించారు. ఫలితంగా స్పీకర్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. బుధవారం (జూన్ 26) ఈ ఎన్నిక నిర్వహించనున్నారు.

### 1925 - 1946 మధ్య ఆరు సార్లు

స్వాతంత్ర్యానికి పూర్వం 1925 ఆగస్టు 24న అప్పటి 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ'కి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత అదే పార్లమెంటుగా మారింది. ఆ ఎన్నికల్లో టి.రంగాచారియార్‌పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్‌భాయ్ జె.పటేల్ స్పీకర్‌గా నెగ్గారు. కేవలం రెండు ఓట్ల (58-56) తేడాతో విజయం సాధించారు. 1925 - 1946 మధ్య ఆరుసార్లు సభాపతి పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి. చిట్టచివరిగా 1946లో ఎన్నికైన కాంగ్రెస్ నేత జి.వి.మౌలాంకర్.. ఆ తర్వాత తాత్కాలిక పార్లమెంటుకు కూడా స్పీకర్‌గా కొన్నాళ్లు కొనసాగారు.

### స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి

1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. అదే సంవత్సరం స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అందులో శంకర్ శాంతారామ్‌పై మౌలాంకర్ విజయం సాధించారు. ఆ ఎన్నికలో మౌలాంకర్‌కు 394 ఓట్లు రాగా శాంతారామ్‌కు 55 ఓట్లు దక్కాయి. ఇక, 1976లో (ఎమర్జెన్సీ సమయంలో) బలిరామ్ భగత్, జగన్నాథ్ రావు పోటీ పడగా 344 ఓట్లతో భగత్ విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఏకాభిప్రాయంతోనే జరుగుతోంది. ఎం.ఎ.అయ్యంగార్, జి.ఎస్.ధిల్లాన్, బలరాం జాఖడ్, జి.ఎం.సి.బాలయోగి వరసగా రెండు విడతలు ఈ పదవికి ఎన్నికయ్యారు.

# శ్రీకాకుళం ఎమ్మెల్యేను కలిసిన ఏఐటీయుసి నేతలు



**శ్రీకాకుళం, జూన్ 25 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం మండలం కిష్టప్ప పేటలో గల ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అసంఘటిత, సంఘటిత కార్మికులు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంతకు ముందు పూల మాలలు వేసి సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము, మత్స్యకార్మిక సంఘం నాయకులు ఎన్.తవుడు బెహరా తదితరులు పాల్గొన్నారు.

# మరువాడ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్లు అందజేత



**శ్రీకాకుళం, జూన్ 25 (నిఘా న్యూస్):** సంతబొమ్మాలి మండలం మరువాడ ఎంపీయుపి స్కూల్ కి మరువాడ యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు రూ.45 వేల విలువచేసే కంప్యూటర్ పరికరాలు వితరణగా అందజేశారు.వీటిని విద్యా కమిటీ చైర్మన్ సూరాడ దాసరాజు, హెచ్ఎం.రాజీవ్ కు అందించారు.ఈ సందర్భంగా దాసురాజు మాట్లాడుతూ యూత్ పెద్దలు సహకారంతో పాఠశాల అభివృద్ధికి డెల్ సిపియు, వ్యూ సోనిక్ మానిటర్, హెచ్పి ప్రింటర్ అందజేశామని తెలిపారు.ఈ సందర్భంగా మరువాడ యూత్ అసోసియేషన్, గ్రామ పెద్దలకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



**కారేపల్లి, జూన్ 25 (నిఘా న్యూస్):** మండల పరిధిలో వెంకట్యాతండా ఊరి చివర విద్యుత్తు స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది. ఆర్అండ్ రహ దారికి పక్కనే 11 కేవీ విద్యుత్తు తీగలతో కిందకు వాలి ఉంది. గాలి వానలకు ఏ సమయంలో కింద పడుతుందో అని స్థానిక ప్రజలు నిత్యం భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంపై విద్యుత్తు సంస్థ ఏఈ విజయ్ కుమార్ ను ప్రశ్నించగా, పరిశీలించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# రోగాలను అంటిస్తున్న మురికి కాలువ

### మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఎంపీఓ కు వినతి



**కారేపల్లి, జూన్ 25 (నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని సైడ్ కాలువలలో మురుగునీరు నిండి అపరిశుభ్రంగా ఉందని, వెంటనే కాల్వలు శుభ్రం చేసి, నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆ ప్రాంత వాసులు బిఆర్ఎస్ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ సోమవారం ఎంపీఓ పర్వీన్ కైసర్ ను పెద్దమ్మ గడ్డ ప్రాంతానికి తీసుకువెళ్లగా, ఎంపీఓ మురుగు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన చిరు వర్షానికి కాలువలలో నీరు నిండి, ఎటు వెళ్లడానికి వీలు లేక, మురుగునీరుగా మారిందని, మిగిలిన నీరు రోడ్డుపైకి చేరి ఈ ప్రాంత వాసులకు అసౌకర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయకపోతే రాబోయే రోజులలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోయారు. ఆ ప్రాంతాలను పరిశీలించిన ఎంపీఓ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శికి చెప్పి, రెండు, మూడు రోజులలో సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛభారత్ లో పాల్గొన్న కార్పొరేటర్



**సైదాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ బోర్డు కాలనీలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో డివిజన్ బిజెపి కార్పొరేటర్ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం పార్కులో మొక్కలకు నీళ్లు పోసి పూడ్చి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వతహాగా తమ ఇంటి పరిసరాలను, కాలనీలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మొక్కలను పెంచాలని సూచించారు.

# ఎరువులు తీసుకున్నపుడే నగదు చెల్లించాలి

### అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలి
### సమీక్ష సమావేశంలో మంత్రి అచ్చె న్నాయుడు



**అమరావతి/శ్రీకాకుళం, జూన్ 25 (నిఘా న్యూస్):** ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఎరువులు రైతులు థీసుకున్నపుడే నగదు చెల్లిస్తే సరిపోతుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అధికారులకు ఆదేశించారు. మంగళవారం వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులతో విజయవాడ వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎరువుల కోసం ముందుగా నగదు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎరువులు తీసుకున్నప్పుడే నగదు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టిందన్నారు. తక్షణమే ఖరీఫ్ సీజన్ కోసం రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు చేసేందుకు భూసార పరిక్షా కేంద్రాలు ఏర్పాటుకు ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల నమూనాలు సేకరించి ఫలితాలు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి కూడా భూసార పరీక్షల ఫలితాలు విడుదల కాకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అన్ని రకాల విత్తనాలు రాయితీపై అందించేందుకు సమాయత్తం కావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క రైతుకు కూడా వ్యక్తిగతంగా రాయితీలో యంత్ర పరికరాలు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రాయితీలో గ్రూపులకు అందించిన ట్రాక్టర్లలో భారీ అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. అక్రమాల సంగతి తేల్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన విధంగా రైతులకు యంత్ర పరికరాలు రాయితీలో అందించేందుకు కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. భవనాలకు రంగులు మార్చే వృధా ఖర్చులు చేయవద్దని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన వృధా ఖర్చు మన ప్రభుత్వంలో చేయవద్దని అధికారులను ఆదేశించారు.

# ప్రజాస్వామిక విప్లవంతోనే సమస్యల పరిష్కారం



### ● కామ్రేడ్ ఎంవి.ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి లిసిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్

**జవహర్ నగర్, జూన్ 25 (నిఘా న్యూస్):** దోపిడి, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన గోదావరి లోయ విప్లవ ప్రతిఘటనోద్యమ నాయకులు కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కలు పీడిత ప్రజలకు ప్రియమైన నేతలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ కొనియాడారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, వెంకటేశ్వరకాలనీలో గల మా గృహలక్ష్మీ సేవా సంఘం ఆవరణలో ఎం.వి.ప్రసాద్, వసంతక్కల 19వ వర్ధంతిని ఐపిఓడబ్ల్యూ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.పుణ్యవతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ జూన్-18 నుండి 25 వరకు జిల్లాల వారిగా ప్రసాదన్న, వసంతక్కల వర్ధంతి సభలు, సమావేశాలు నిర్వహించండని ఇచ్చిన పిలుపులో బాగంగా జరిగిన సభలో ఎం.ప్రభాకర్ తో పాటు, భారత రైతు-కూలీ సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపిఓడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సన్న, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ మహమూద్ నేతప్ప, మైమూద్, సిద్దిరాజు, బిడిగే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభకు ప్రారంభంలో ప్రసాద్, వసంతల చిత్రపటాలకు పూలమాలలు వేసి, సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, ఘనమైన నివాళులు అర్పించారు.

# విమర్శలకే పరిమితం అవుతున్న కాంగ్రెస్ నేతలు



### నిలిచి పోయిన పెండింగ్ పనులు పూర్తి చేయండి
### రోడ్లు, భవనాల శాఖ అధికారికి వినతి పత్రం

**వనపర్తి, జూన్ 25 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణంలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారని, 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయాలని బీఆర్ఎస్ నేతలు అధికారులను కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయంలో అధికారి సీతారామస్వామికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ముగిసి ఏడు నెలలు కావస్తున్న పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు, బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని హామీలు ఇచ్చినా కాంగ్రెస్ నేతలు విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని వారు మండిపడ్డారు. వెంటనే పెండింగ్ విస్తరణ పనులు, బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్,కంచె రవి, నాయకులు ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, జాత్రు నాయక్, నీలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ఎఫ్ సి ఐకి సకాలంలో ధాన్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి, జూన్ 25 (నిఘా న్యూస్):** రైస్ మిల్లర్లు ఎఫ్సీఐకి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి శివారులోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయ పల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించి మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్యాల గోడౌన్ లో ఎస్.పీ.ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని, మిగతా 43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని, మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్ ఇతర అధికారులు సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# లక్ష్మీసామ్రాజ్యంను అభినందించిన చంద్రబాబు

### ఇటీవల అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మి



**హైదరాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** ఏపీలో ఘన విజయం సాధించి మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు, మంత్రి లోకేష్ బాబు, కేంద్ర మంత్రి పి.చంద్రశేఖర్‌ను రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు ఎన్.లక్ష్మీ సామ్రాజ్యం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్.లక్ష్మీ సామ్రాజ్యం మాట్లాడుతూ ఇటీవల అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరిగిన నార్త్ అమెరికన్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో తాను గోల్డ్ మెడల్ సాధించడం పట్ల వారు అభినందనలు తెలిపినట్లు లక్ష్మి చెప్పారు. టిడిపి పాలనలో చంద్రబాబు, లోకేష్ బాబు విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# కూరగాయ పంటకు సబ్సిడీ ద్వార డ్రిప్ అందజేత

**తూప్రాన్, జూన్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వివిధ గ్రామాల రైతులకు ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటలకు, పండ్ల తోటలకు, కూరగాయలు ఇతర పంటలకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు రాయితీపై అందుబాటులో ఉన్నవి. ఎస్సీ ఎస్టీ సంబంధిత రైతులకు రైతులకు 100 శాతం రాయితీతో, బీసీ చిన్న సన్నకారు రైతులకు 90 శాతం రాయితీతో ఇతర రైతులకు 80 శాతం రాయితీతో డ్రిప్పు, స్ప్రింక్లర్ సిస్టం అందుబాటులో ఉన్నవి. ఆసక్తిగల రైతులు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రం ద్వారా టీజీఎంఐపి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోగలరని ఉద్యానవన శాఖ అధికారి తెలిపారు.

# కరీంనగర్ లో కూనంనేనికి ఘన స్వాగతం



**కరీంనగర్, జూన్ 25 (నిఘా న్యూస్):** కొత్తగూడెం శాసనసభ్యులు కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా ఆయనకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బైపాస్ నుండి పార్టీ కార్యాలయం వరకు బైకులతో ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకడం జరిగిందని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. మతతత్వ బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ పెద్ద ఎత్తున కార్యకర్తలు నినదించారు. కార్యకర్తలతో ఎమ్మెల్యే బైక్ నడిపి ఉత్సాహపరిచారు. బైక్ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పొన్నగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ నలువాల సదానందం, బ్రాహ్మణపల్లి యుగంధర్, సాయి వేణి రాజమల్లు, కాల్వ శ్రీనివాస్, కాల్వ కొమురయ్య, పులగొర్ల కుమార్ మల్లేశం సంపత్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీలకు పల్లవి విద్యార్థులు ఎంపిక



**బోడుప్పల్, జూన్ 25 (నిఘా న్యూస్):** నేపాల్ లోని ఖాట్మండులో జులై 9 నుండి 12 వరకు జరగబోవు అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ విద్యార్థులు ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో తొమ్మిదవ తరగతి విద్యార్థి కొక్కుల మౌక్తిక, పదవ తరగతి విద్యార్థులు ఆవుల సహర్ష్, సక్కి యశ్ వర్ధన్ పాల్గొని విజేతలుగా నిలిచారు. ఇప్పుడు ఈ ముగ్గురు విద్యార్థులు అంతర్జాతీయ టార్గెట్ బాల్ క్రీడలో ఆడడానికి ఎంపికైనట్లుగా పాఠశాల చైర్మన్ కొమరయ్య, డైరెక్టర్ సుశీల కుమార్ ప్రిన్సిపల్ తనూజ తెలియజేశారు. జాతీయ స్థాయిలో గెలుపొంది భారతదేశం తరపున అంతర్జాతీయ స్థాయిలో ఆడటానికి తమ పాఠశాల విద్యార్థులకు అవకాశం లభించినందుకు అభినందనలు తెలిపారు. వారు విజేతలుగా తిరిగి రావాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆశీర్వదించారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**చిలుకానగర్, జూన్ 25 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో బీరప్ప గడ్డ రాఘవేంద్ర నగర్ సాయిరాం నగర్, చిల్కానగర్ గుట్టపై తదితర ప్రాంతాల్లో ప్రజల అభ్యర్థన మేరకు ఖాళీగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ పై డివిజన్ లో చీకటిగా ఉన్న ప్రాంతాల్లో నూతన ఎలక్ట్రికల్ లైట్స్‌ని ఏర్పాటు చేసి ఆ పనులను మంగళవారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టినట్లు కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ బాలు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ శివరామకృష్ణ, లైన్ మెన్ బాలరాజ్ బస్తీ వాసులు వంశీ సుబ్బారావు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బిజెపి నేతలు



**గోల్నాక, జూన్ 25 (నిఘా న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్యం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు గోల్నాక డివిజన్ లో బిజెపి నేతలు ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా సీనియర్ బిజెపి నాయకుడు మరికంటి కృష్ణంరాజు ముదిరాజ్ తన తల్లి పేరున డివిజన్ లోని ఉమా మహేశ్వర దేవాలయంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆర్ విఎల్ రమేష్, గాంధీ, నిరంజన్, సంతోష్ వర్మ, హనుమంత రాజ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నివారణలో జాగిలాల సేవలు అమోఘం

## జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్



**సంగారెడ్డి, జూన్ 25 (నిఘా న్యూస్):** జిల్లాల్లో మాదక ద్రవ్యాల ఉనికినీ కనిపెట్టుటకు శిక్షణ నిచ్చిన జగిలాలను వినియోగించు కొనాలని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పోలీసు అధికారులు ఆదేశించారు. మంగళవారం పోలిస్ డాగ్ స్క్వాడ్ శిక్షణ కేంద్రం పరిశీలించారు. శిక్షణ పొందిన జాగిలాల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మూలాలు జిల్లాలో కనిపించకూడదని సిబ్బందికి సూచించారు. మాదక ద్రవ్యాల ఉనికి కనిపెట్టడంలో అత్యున్నతమైయిన శిక్షణ పొందిన జగిలాలను ఉపయోగించి సత్ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, నార్కోటిక్ డ్రగ్, ఓపియం, ఆల్ఫాజోలం వంటి మాదక ద్రవ్యాల వినియోగం కనిపించదని, నివృత్తి కోసం అన్ని రకాల చర్యలు చేపట్టాలని తెలిపారు. మాదక ద్రవ్యాల నివారణకు పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. గంజాయి, అల్ఫాజోలం వంటి మాదక ద్రవ్యాలలు అక్రమ రవాణా జరగకుండా పటిష్ట మైయిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జాగిలాల సేవలను వినియోగించుకొని మరిన్ని సత్ఫలితాలు రాబట్టానున్నామని పేర్కొన్నారు. డాగ్ హ్యాండ్లర్స్ విశ్వనాథమ్, మొగులయ్య, జగదీశ్వర్ అంజయ్యకు శిక్షణ లో ఏమాత్రం ఏమరపాటు తగదని సూచించారు. నాణ్యమైన శిక్షణను అందించి, మాదక ద్రవ్యాల అచూకి గుర్తించే విధంగా జాగిలాల శిక్షణ ఉండాలని సూచించారు.

# దైవారాధనతో.. మనిషిలోని ఆవేదన దూరం



## ధర్మాచరణ మనిషికి ధైర్యాన్ని ప్రసాదిస్తుంది

## డాక్టర్.మల్లు వేంకటరెడ్డి



**ఆళ్లగడ్డ, జూన్ 25 (నిఘా న్యూస్):** ఆరాధనకు అలవాటు పడిన చిత్తము ఆవేదనకు దూరమవుతుందని, ఆవేదనను కల్పించే పరిస్థితులు ఆసన్నమైనపుడు ఎవరు శాంతిని కోల్పోకుండా ఉంటారో వారే ధైర్యవంతులని, ధర్మాచరణమే మనిషికి ధైర్యాన్ని ప్రసాదిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లితాండా లోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరం నందు వారు ధార్మిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణం లోని కొన్ని ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, శీల హరిదాస ఠాకూర్ దాస్, ఉపాధ్యాయులు తల్లం వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచార మండలి సభ్యులు టివి. వీరాంజ నేయరావు, సర్పంచ్ నరేంద్ర, పురోహితులు రఘునాథ శర్మ, పూజారి మూడే గోవింద స్వామి ధర్మ ప్రచారకులు నరసింహ రావు, రాజా నాయక్ నరసింహ నాయక్, వెంకట నాయక్ సేవా నాయక్ బుక్యే ధనకా నాయక్, బుక్యే కృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్లినిక్ ను సద్వినియోగం చేసుకోండి: డా.స్వప్న



**అమీర్పేట, జూన్ 26 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగర పరిధిలోని అమీర్ పేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళా ఆరోగ్య క్లినిక్ నిర్వహించి మహిళలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి డాక్టర్ స్వప్న వెల్లడించారు. మహిళా ఆరోగ్య క్లినిక్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో మహిళలకు గర్భిణీ స్త్రీలకు, ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఆరోగ్య క్లినిక్ ను 60 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. అందులో తదితర వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా నలుగురు మహిళలకు రక్తహీనత ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఆరు మంది మహిళలకు థైరాయిడ్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ముగ్గురికి అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. నలుగురికి మధుమేహ వ్యాధి నిర్ధారణ అయిందని వెల్లడించారు. మిగతా మహిళలకు సర్వ సాధారణంగా వచ్చే మోకాళ్ల నొప్పులు, శరీర నొప్పుల సమస్యలు ఉన్నాయని తెలిపారు. అవసరమైన వారికి తగిన మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, రక్త పోటు ఉన్నవారికి నెలకు సరిపడు మాత్రలు ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. మహిళలు గర్భిణీ స్త్రీలు, ప్రజలు ఆరోగ్య నియమావళి పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆటో బోల్తా పడి 16 మందికి గాయాలు

- కొత్తగూడెం
- ఆసుపత్రికి క్షతగ్రాతుల తరలింపు
- పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





**కొత్తగూడెం, జూన్ 25 (నిఘా న్యూస్):** లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో బోల్తాపడి 16 మంది కూలీలకు గాయాలయ్యాయి, వీరిలో బొర్రా వీరబాబు, కోరం పార్వతి, చింత సుజాత, మూలకం ఉమ అనే నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీదేవిపల్లి మండలం చింతపెంటిగూడెం గిరిజన గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మైలారం గ్రామపరిధిలోని పొలాల్లో కూలిపనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని క్షతగ్రాత్రులను పరామర్శించారు, ఘటనపై దిగ్భ్రాంతి వ్యవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమని, ప్రాణాపాయం సంభవించక పోవడం ఒకింత మంచి పరిణామమని అన్నారు. ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స అవసరమున్న క్షతగ్రాత్రులను ఇతర ఆస్పత్రికి రెఫర్ చేయాలను సూచించారు, ప్రభుత్వం నుంచి బాధితులకు పరిహారం అందించాలని కోరారు. క్షతగ్రాత్రులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి పూనెం శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు భూక్య దస్రు, దీటి లక్ష్మీపతి, కోడి లింగయ్య తదితరులు వున్నారు.

# ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**తూప్రాన్, జూన్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఆధార్ కార్డు ప్రక్రియ చిన్న పిల్లలకు అన్ని గ్రామ పంచాయతీ పాఠశాలలో చేయడం జరిగింది. ఆధార్ జీవితానికి ఐడి కార్డు కావడంతో పిల్లల తల్లితండ్రులు చొరవచూపి చేసుకొంటున్నారు. ఇందులో భాగంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని విద్యాలయాలలో సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఆధార ప్రక్రియను కొనసాగించడానికి విద్యాధికారులు నిరాకరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఆధార్ కార్డు ప్రక్రియ దేశంలోని అందరికీ అవసరమే కాని దీనికి విరుద్ధ సమీకరణలు తూప్రాన్ మున్సిపల్ లో చోటు చేసుకోవడం శోచనీయం. మెదక్ జిల్లా ఉన్నత అధికారులు విద్యాధికారులు చొరవ చూపి ఆధార్ కార్డు సర్వ శిక్ష అభియాన్ కు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆధార్ కార్డు లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని దీన్ని దృష్ట్యా మెదక్ జిల్లా ఉన్నత విద్యా అధికారులు తక్షణమే స్పందించి చొరవ చూపి ప్రత్యేక సర్వ శిక్షణ అభియాన్ ద్వారా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కొలిచెలిమె లక్ష్మణ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

## కాలేరు యమునా బాయి ట్రస్ట్



**హబ్సిగూడ, జూన్ 25 (నిఘా న్యూస్):** హబ్సిగుడా డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలేరు యమునా బాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయన కుమారుడు టిఆర్ఎస్ నాయకులు, కాలేరు జమున బాయి ట్రస్ట్ ఫౌండర్ కాలేరు నవీన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని 6వ తరవగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మేటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యమునా బాయి ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. అలాగే పాఠశాలకు సంబంధించిన సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యపై సానుకూలంగా స్పందించి ఏటువంటి సమస్యనైనా తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంథం నాగేశ్వరావు కాలేరు సుధాకర్ అజిత్ రెడ్డి, సూరం శంకర్, చాంద్ పాషా బొసాని పవన్ కుమార్ అద్విత్, శ్యామ్, నాని చందు, లక్ష్మణ్ రావు మహిళ నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి



**లోకేశ్వరం, జూన్ 25 (నిఘా న్యూస్):** బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మోహన్ రావు వివరాల ప్రకారం పంచగుడి గ్రామానికి చెందిన కుమ్మరి సాయన్న (55) పంచగుడి నుండి లోకేశ్వరం గ్రామానికి పని నిమిత్తం బైక్ పై వస్తుండగా బైక్ అదుపుతప్పి కల్వర్టుకు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కూతురు పోతుగంటి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎఎస్పీ



**భైంసా, జూన్ 25 (నిఘా న్యూస్):** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భైంసా ఎఎస్పీ కాంతిలాల్ పటేల్ సూచించారు. మంగళవారం కబీర్ మండలం దొడర్నా గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వారితో ఓటీపీలు, పాస్ వర్డు షేర్ చేసుకోవద్దని సూచించారు. గుర్తు తెలియని నెంబర్ల నుంచి వచ్చే లింక్స్ ఓపెన్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ నైలు,ఎస్ఐ రవీందర్ పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో రైతు నేస్తం



**లోకేశ్వరం, జూన్ 25 (నిఘా న్యూస్):** లోని రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా – రైతుల అభిప్రాయాల సేకరణ, వాన కాలం పంటల సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఏడీఏ వీణ, మండల వ్యవసాయ అధికారి గణేశ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లోని గోల్నాక లో నాలా, భాగ్యనగర్ కమాన్, బాయమ్మ గల్లీ తదితర ప్రాంతాల్లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన డివిజన్ కార్పొరేటర్ అమృత తదితరులు.

*–నల్లకుంట, జూన్ 25 (నిఘా న్యూస్):*

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా



**పెబ్బేరు, జూన్ 25 (నిఘా న్యూస్):** వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వాహనాలకు నెంబర్ప్లేటు లేకుండా రోడ్లపై నడుపుతున్న వారిని పట్టుకునేందుకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈక్రమంలో నెంబర్ ప్లేటులేని బైక్లను పట్టుకున్న పోలీసులు సీజ్చేసి పోలీస్స్టేషన్కు తీసుకొచ్చారు. యజమానులను పోలీసులు స్టేషన్కు పిలిపించి నెంబర్ ప్లేటు బిగింపజేసి వాహనాలను వారికి అప్పగించారు. అనంతరం ఎస్ఐ మట్లాడుతూ మైనర్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్లపైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎవరికైనా సరే మూడు నెలల జైలు శిక్ష తప్పదని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**లొకేశ్వరం, జూన్ 25 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి కదంబ మహేష్ కోరారు. మంగళవారం మండలం రాజూరాలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వార్డుల్లో పర్యటించి పాత కుండలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని సిబ్బందితో పారబోయించారు. ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశవర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సమస్యలపై చర్చ



**మల్కాజ్గిరి, జూన్ 25 (నిఘా న్యూస్):** బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మల్కాజ్గిరి జోన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశము జనరల్ సెక్రెటరీ పులిపాక రవీందర్ నివాసంలో నిర్వహించారు. జోన్ కార్యక్రమాలను ఏ విధంగా అభివృద్ధి బాటలో తీసుకుని వెళ్ళాలో చర్చించి నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదానం సత్యనారాయణ మూర్తి, ఎస్.వెంకటేశ్వర శర్మ, ఎం.శేషగిరిరావు, పి.శేషగిరిరావు, ఉన్నవ శ్రీధర్ బాబు, ఆర్ఎస్ శంభో ప్రసాద్ కందిబండ నరసింహారావు, నేమాని శ్రీనివాస్, ఎస్. కామేశ్వరరావు, శ్రీ రఘురాం ఎస్.శ్రీనివాస రావు, పులిపాక గీత పుత్రేవుల శారద చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యా కిట్లు పంపిణీ



**చంద్రగిరి, జూన్ 25 (నిఘా న్యూస్):** పాకాల మండలం గాదంకి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన విద్యా కిట్లను స్థానిక నాయకులు, హెచ్.ఎం చంద్రశేఖర్ ఉపాధ్యాయురాలు శోభారాణి సమక్షంలో మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి మంగళవారం అందజేశారు. విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, రాజు, సుబ్బు,రవి, చంద్రమౌళి, హరి, వెంకటేష్, సుదర్శన్, రఫీ, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి బొగ్గు బ్లాకులు కేటాయించాలి



## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**పెబ్బేరు, జూన్ 25 (నిఘా న్యూస్):** రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాళా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాట ప్రారంభించిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ అన్నారు.సిపిఎం పార్టీ పెబ్బేరు మండల కమిటీ సమావేశం పెబ్బేరు పట్టణంలో సిపిఎం పార్టీ మాజీ ఎంపీటీసీ జి.బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాళా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం పాట ప్రారంభించింది. రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి, హైదరాబాద్‌లోనే ఈ ప్రక్రియ ప్రారంభించటం ఆందోళనకరం. ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొనటం ఆశ్చర్యకరం. ఒకవైపు బొగ్గు బ్లాకును వేలం వేస్తూ, మరొకవైపు సింగరేణిని ప్రైవేటీకరించ బోమని మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారు.ఇది ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజలను మోసం చేయటమే అని తక్షణం వేలంపాట రద్దు చేయాలనీ, రాష్ట్రంలో బొగ్గు తవ్వే సంస్థగా సింగరేణికే బొగ్గు బ్లాకులు అప్పగించాలనీ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో రెండు ప్రైవేటు సంస్థలకు కేంద్రం కట్టబెట్టిన రెండు బొగ్గు బ్లాకులు కూడా తిరిగి సింగరేణికే అప్పగించాలని కోరారు. బొగ్గు గనులను సింగరేణికి నేరుగా అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని నేరుగా ఈ బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 28న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో సిపిఎం పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, కార్యదర్శి ఎండి.ఖాజా, సిపిఎం నాయకులు భాస్కర్,ఉషన్న, దేవన్న, లక్ష్మన్న, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను ప్రారంభించాలి

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్



**ముస్తాబాద్, జూన్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా అర్హులైన వారికి అందించడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు కట్టిస్తామన్న హామీ నెరవేర్చాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఆరులైన వారందరినీ కలుపుకొని వారికి న్యాయం జరిగేంతవరకు భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించండి



**అల్లూరి జిల్లా, జూన్ 25 (నిఘా న్యూస్):** గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాలని ఐటీడీఏ పివో వి.అభిషేక్ స్పష్టం చేశారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ లో మంగళవారం నిర్వహించిన సబ్ డివిజనల్ ఎక్సలెంట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టల్ శాఖ నిర్వహిస్తున్న బీమా పథకాలు గిరిజనులకు తెలపాలన్నారు. అనంతరం భీమా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఉద్యోగులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# బడికి బస్సును ఏర్పాటు చేయాలి



**యలమంచిలి, జూన్ 25 (నిఘా న్యూస్):** యలమంచిలి పాఠశాలలో కళాశాలలో సుమారు ఐదు వేల మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల నుండి వచ్చి చదవడం జరుగుతుందని తమ ప్రాంతాల నుండి యలమంచిలికి వచ్చేందుకు సరైన బస్సు సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే బడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ య లమంచిలి డివిజన్ సెక్రెటరీ కేశవ అన్నారు. మంగళవార ఇదే విషయంపై స్థానిక తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

# నిఘా ఎఫెక్ట్.. నర్సాపూర్ చౌరస్తాలో ఐలాండ్ సుందరీకరణ



**తూప్రాన్, జూన్ 25 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన ఐలాండ్ గత కొంతకాలంగా నిర్వీర్యంగా మారిపోయిందని ప్రభుత్వ నిధులను దుర్వినియోగ పరిచారాన్ని కలం నిఘా పత్రికలో వచ్చిన వార్త కథనానికి తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ తక్షణమే స్పందిస్తూ దానిని ఒక అద్భుత రీతిలో తీర్చిదిద్ది మిరుమిట్లు గొలిపే కాంతులతో సుందరీ కరణ చేశారు.

# మత్తు పదార్థాలకు దూరంగా యువత ఉండాలి

## పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, జూన్ 25 (నిఘా న్యూస్):** మాదక ద్రవ్యాలు వాడడంతో విద్యార్థులు, యువత భవిష్యత్ అంధకారం అవుతుందని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి జయరాములు అధ్యక్షతన మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సరదాగా మొదలయ్యే అలవాటుతో చివరికి బానిసగా మారతారన్నారు. మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నా, సేవించినా కఠిన శిక్షలు అమలు పరుస్తుందని తెలిపారు. డ్రగ్స్ వాడకంతో తలెత్తే పరిణామాలను విద్యార్థులకు ఎస్సై వివరించారు.విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థుల ప్రాంతాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసువారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పాతిమా ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అల్వాల



**మేడ్చల్, జూన్ 25 (నిఘా న్యూస్):** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా సమావేశాన్ని మంగళవారం మేడ్చల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణానికి చెందిన అల్వాల రఘురామచారి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమ య్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శిపుపల్లి రాజేశం,ప్రధాన కార్యదర్శి అణిపెద్ది వేణుగోపాల చారి చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా వడ్ల అశోక్ చారి, ఉపాధ్యక్షులుగా శ్యామ్ రావుచారి, సంయుక్త కార్యదర్శిగా మొనంగిరి శ్రీకాంత్ చారి, కోశాధికారిగా మొలంగిరి బాలరాజు చారి లుగా నియమితులయ్యారు. విశ్వకర్మీయ టింబర్ మరియు సామిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా వడ్ల పండరీ చారి నియామకం అయ్యారు.అనంతరం అధ్యక్షుడు శిపుపల్లి రాజేశం మాట్లాడుతూ రచమల్ల పున్నమాచార్యులు ఈపరిషత్ ని వ్యవస్థాపించారన్నారు.గత పది సంవత్సరాల ప్రభుత్వ కాలంలో విశ్వకర్మలకు ఏం జరగలేదన్నారు.ప్రస్తుత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా విశ్వకర్మల సమస్యలు పరిష్కరించాలని కోరారు. విశ్వకర్మలపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు, కర్ర సేకరణ తదితర సమస్యల పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమూలం రాఘవచారి, బొడ్డిపల్లి చరణ్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకున్నోళ్లకు అన్యాయం జరగదు



## ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి

**సిద్దిపేట, జూన్ 25 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పూర్తిస్థాయిలో పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహదారు వేం నరేందర్ రెడ్డి భరోసానిచ్చారని, సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు కొండపాక విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రవీందర్ గౌడ్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహదారు వేం నరేందర్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబులను హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు నామినేటెడ్ పదవుల విషయంలో జరుగుతున్న అవకతవకల గురించి తెలిసిందని, మొదటి నుండి పార్టీని నమ్ముకొని ఉన్న ఎవరికి అన్యాయం జరగనివ్వ బోమని బరోసానిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తప్పకుండా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీయడంతోపాటు అధిష్టానానికి నివేధిస్తామని తెలిపారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ సమన్యాయం చేస్తామని పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తామన్నారు. నామినేటెడ్ పదవుల్లో అందరికి సమ ప్రాధాన్యత దక్కేలా చూస్తామని, అందిరిని కలుపుకు పోయేలా చర్య తీసుకుంటామని చెప్పారు. మంత్రి కొండా సురేఖతో, ఫోన్లో మాట్లాడిన శ్రీకాంత్ రావు, మల్లారెడ్డి పార్టీలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వారు పలు సూచనలు వివరిస్తూ కార్యకర్తలకు అన్ని విధాలుగా అధిష్టానం అండగా ఉంటుందని, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటామని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు నాయని యాదగిరి, గోపాలరావు, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, ములుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ తీగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, ఛాట్లపల్లి మాజీ ఎంపిటిసి నర్సింలు,మన్నె కృపానందం, వర్గల్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు అనిల్ రెడ్డి,క్యాసారం బాబఫణి కుమార్, బునారీ రాజు, చట్లపల్లి వేంకటేశ్వర రెడ్డి తదితరులున్నార నాయకులు పాల్గొన్నారు.

# ఒక మొక్క నాటితే చుక్క వర్షం పడుతుంది

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

## స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్



**పెబ్బేరు, జూన్ 25 (నిఘా న్యూస్):** పర్యావరణ రక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అలంపూర్ నుంచి హైదరాబాద్ కు స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్ చేపట్టిన యాత్ర మంగళవారం పెబ్బేరు పట్టణంలోని షిరిడి సాయిబాబా,అయ్యప్ప స్వామి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో కొబ్బరి, మామిడి బాదం, మొక్కలు నాటి పెబ్బేరు పట్టణంలోని ప్రజలకు అవగాహన కల్పించుకుంటూ పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందిచే మొక్కలు నాటించి కంచిరావుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణ సాగర్ మాట్లాడుతూ నిద్ర వ్యవస్థలో ఉన్న యువతను నిద్ర లేపాలని ఎప్పుడైనా చిన్నపిల్లలు వర్షం ఎక్కడి నుంచి వస్తుందని అడుగుతే దేవుడు కురిపిస్తాడని చెప్పేవారు కానీ ఇప్పుడు మనం ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం పడుతుందని చెప్పండి, పట్టుదలతో ప్రయత్నిస్తే చిన్న విత్తనమే భూమిని చీల్చుకుని మహావృక్షములా ఎదుగుతుంది. ప్రతి ఒక్కరూ పాదయాత్రలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. పాదయాత్రలో ఉండంగా పెబ్బేరు పట్టణంలో మాజీ సర్పంచ్ సంతోష్ ఇంట్లో నాగుపాము ఉందని సమాచారం ఇవ్వగా కృష్ణ సాగర్ వెళ్లి పామును పట్టి పర్యావరణ పరిరక్షణపై ఎస్సీ కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్నేక్స్ సొసైటీ సభ్యులు గోపాల్ యాదవ్, దేవేందర్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, వనపర్తి జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిఎంఓ యుగేందర్, మహానంది, కంచిరావుపల్లి పంచాయతీ సెక్రెటరీ బాల వెంకటన్న,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సరస్వతి, రాములు పాల్గొన్నారు.

# మంత్రిపై కాటసాని విమర్శలు తగదు



**కొలిమిగుండ్ల, జూన్ 25 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో వైసీపీ నాయకుడు మల్లేష్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోడ్డు పనులు చేస్తుంటే ఆర్ అండ్ బి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారని, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ వారితో సి ఎస్ ఆర్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చెబుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారుల అనుమతి ఉండాలని ఆయనకు తెలియదా అని టిడిపి నాయకులు వీఆర్. లక్ష్మీ రెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి కలిసి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని టిడిపి నాయకులు ప్రశ్నించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పై కాటసాని రామిరెడ్డి ఏక వచనంతో మాట్లాడుతూ విమర్శలు చేయడం ఆయనకు తగదని గత వైసీపీ ప్రభుత్వంలో టిడిపి నాయకులు కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఆనాడు మేము సహనం పాటించామని ప్రజలలో సానుభూతి పొందేందుకే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిపై కాటసాని రామిరెడ్డి విమర్శలు చేస్తున్నారని రానున్న కాలంలో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివృద్ధి చేస్తారని టిడిపి నాయకులు వీఆర్ లక్ష్మీ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు వీఆర్. లక్ష్మీ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, తోట అమర్నాథ్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, శేషారెడ్డి, వెంకట రామిరెడ్డి, అశ్వర్థ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు ప్రభుత్వ విద్యార్థి ఎంపిక



**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 25 (నిఘా న్యూస్):** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని చెప్యాల రాజకుమారి క్రీడా పాఠశాల ప్రవేశం కోసం మండల స్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయింది. మండల విద్యాశాఖాధికారి టి. సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పీఈటీలు కుమారస్వామి, దుర్గాప్రసాద్, ఈర్ల నరేష్, నజీమ్ లు ఏడు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చెప్యాల రాజకుమారి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన రాజకుమారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య, ఉపాధ్యాయినులు విజయలక్ష్మి, సమత, భారతి లు అభినందించారు. ఈ సందర్భంగా ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో రాణిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులను కోరారు.

# రైల్వే స్టేషన్ ను పరిశీలించిన డిఆర్ఎం

## మధిరలో పలు రైళ్లను నిలపాలని వినతి

## బిజెపి మధిర కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు



**మధిర, జూన్ 25 (నిఘా న్యూస్):** అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద ఎంపికైన మధిర రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం భరతేశ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైల్వే ఉన్నతాధికారులు మధిర రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పరిచేందుకు నూతనంగా రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను చూపించి ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపడుతున్నామనే విషయాలను డిఆర్ఎంకు వివరించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రైల్వే స్టేషన్ ను పూర్తిగా పరిశీలించారు. అమృత భారత్ పథకం కింద మధిర రైల్వే స్టేషన్ ఎంపికై 25 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను ఆయన పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఒకటవ, రెండవ ప్లాటుఫారంల వైపు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఎప్పుడు కల్లా పూర్తవుతుందో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు, మధిర రైల్వే సిబ్బంది తదితరులు ఉన్నారు. మధిర రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను నిలపాలని కోరుతూ బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలువేరు సాంబశివరావు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాల పేరుతో ఓ.. ఎంఈఓ చిలక్కొట్టుడు

- నాడు నేడు పేరు పై అక్రమాలు
- ఉపాధ్యాయుల నుంచి అందినంత దోచుకున్నారు
- కొందరు నిలదీశారు అక్రమార్జనకు కన్నం వేశారు






**ఎటపాక, జూన్ 25 (నిఘా న్యూస్):** శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు వీటన్నిటికీ గుర్తు శిలాఫలకాల్ను ఈ శిలాఫలకాలపై పెద్ద స్థాయి నాయకులు అధికారుల పేరుతో పాటుగా చోటమోట నాయకుల పేర్లు సైతం దర్శనమిస్తుంటాయి. భావితరాలకు శిలాఫలకాలు ఓ తీపి జ్ఞాపకాలు. అవినీతి రాజుకు నాడు నేడు కార్యక్రమం సైతం ఓ వరంలా మారింది. గత ప్రభుత్వం పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు నాడు నేడు అంటూ ఓ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా చాలా పాఠశాలల రూపు రేఖలు మారాయి. కానీ కొందరికి నాడు నేడు కార్యక్రమానికి సంబంధించిన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లు అవినీతిపరుల సంపాదనకు స్వాగతం పలికినట్లు అయింది. ఈ మండల విద్యాశాఖ అధికారి మరో మండలానికి సైతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ రెండు మండలాల పరిధిలోని సుమారు 25 పాఠశాలకు పైగానే శిలాఫలకాల పేరుమీద అందినంత దోచుకున్నట్లు సమాచారం. నాడు నేడు కార్యక్రమం పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమం దీనికి సంబంధించిన పనులు వాటి ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది. ఈ రెండు మండలాల్లో ఎక్కువగా గిరిజన ఉపాధ్యాయులు ఉండటం వారి అమాయికత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో ఈ అధికారి సఫలమైనట్లు తెలుస్తుంది. అప్పటి ఎమ్మెల్యే తో పాటుగా ఎమ్మెల్సీ పేర్లు తో శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని వీరు అధికార పార్టీకి చెందిన వారని వీర పేర్లతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో మనకు అధికార పార్టీ అండదండలు ఉంటాయని, మీరు వీటి నిమిత్తం డబ్బులు ఇస్తే భవిష్యత్తులో మీకు ఏ ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని చెప్పి చాలామంది ఉపాధ్యాయుల దగ్గర దొడ్డు దండుకున్నట్లు చర్చ నడుస్తోంది. కొందరు ఉపాధ్యాయులు దగ్గరనుంచి యపి ఐ ట్రాన్సాక్షన్ ద్వారా నగదు బదిలీ చేయించుకున్నట్లు కొన్ని ఆధారాలు బయట పడుతున్నాయి. ఈయన అవినీతిపై ప్రతిపక్షం పత్రికలో వరుస కథనాలు వస్తుండడంతో ఈ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటి బయట పడుతున్నాయి. కొందరు తను జరిపిన లావాదేవీలను బయట పెడుతున్నారు. అసలు శిలాఫలకాలు ఏర్పాటు చేసే బాధ్యత మండల విద్యాశాఖ అధికారికి ఉందా అన్నది ప్రశ్న. శిలాఫలకాలు ఏర్పాటు చేయమని పై స్థాయి అధికారులు ఏమైనా ఆదేశాలు జారీ చేసి ఉండి ఉంటే పాఠశాలలకు ఆదేశాలు అంది ఉండేవి. ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి అధికారికంగా నగదు బదిలీ చేసి ఉండేవారు. కానీ ఈ అధికారి ఉపాధ్యాయుల నుంచి నేరుగా తన ఖాతాలోకి నగదు బదిలీ చేసుకోవడం విశేషం. పాఠశాలలో నాడు నేడు పథకంలో మంజూరైన పాఠశాలల ప్రధానఉపాధ్యాయులు దగ్గరనుంచి మూడు వేల నుంచి ఆ పైన వసూలు చేసినట్లు ఆధారాలు బయటకు వస్తున్నాయి. ఈ నాడు నేడు పేరు మీద శిలాఫలకాలు ఏర్పాటు చేయాలంటూ చిలక్కొట్టుడు కొట్టిన విధానం తెలిసినవారు నవ్వుకుంటున్నారు. హుందాతనంగా గౌరవంగా వృత్తిలో ఉన్న ఓ అధికారి ఇలా దిగజారిపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి విషయాలు నిఘా వర్గాలకు తెలియక పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సాధారణంగా ప్రధాన ఉపాధ్యాయుల సమావేశాలు ఉన్నతాదికారుల సమక్షంలో జరుగుతుంటాయి. ఇలాంటి కార్యక్రమాలు ఉన్నప్పుడు వీటిపై చర్చ జరుగుతుంది. ఆ సమావేశాలలోనే ప్రధానోపాధ్యాయులకు, బాధ్యులకు ఉన్నత అధికారులు దిశా నిర్దేశం చేస్తుంటారు. ఇలాంటిదేమీ లేకుండా కొట్టిన ఈ చిలక్కొట్టుడు ఏ ఖాతాలకు పోయిందో ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి విద్యాశాఖలో పోయిన పరువును నిలబెట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ అధికారి బాధ్యతలు నిర్వహిస్తున్న మండలాల్లో నాడునేడు కింద మంజూరైన పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను విచారిస్తే ఎవరు ఎంత ఏ రూపంలో నగదు బదిలీ చేశారో ఉన్నతాధికారులకు ఇట్టే అర్థమయిపోతుంది. శిలాఫలకాలు పేరు మీద వసూలు చేసిన డబ్బులతో ఆ పాఠశాలలో శిలాఫలకం ఏర్పాటు చేశారంటే అది మైసూరుపాకులో మైసూరులా ఉంది. శిలాఫలకాల మీద ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పేర్లు మాత్రమే ఉండటం ఏమిటని పట్టభద్రుల ఎమ్మెల్సీల పేర్లు ఎందుకు లిఖించరంటూ ప్రశ్నించారని తెలిసింది. అసలు శిలాఫలకాలకు ఉపాధ్యాయులు డబ్బులు ఇవ్వడం ఏమిటని గట్టిగా నిలదీయడంతో ఈ అధికారి అక్రమార్జనకు కన్నం పడినట్లు అయింది. వాస్తవానికి ఈ నాడు నేడు కార్యక్రమం పూర్తిగా ఉన్న పాఠశాలలో రూపు రేఖలు మార్చేందుకే గాని నూతనంగా నిర్మించే పథకం కాదు. దీనికి శిలాఫలకాలతో పనే లేదు. ఆ నాయకులు అన్ని పాఠశాలలకు వచ్చి శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసింది లేదు. ఇది ఇలా ఉండగా శిలాఫలకాల పేరుమీద డబ్బులు ఇచ్చిన ఉపాధ్యాయులు తిరిగి ఆ అధికారిని అడగలేక కొందరు బయటికి చెప్పుకోలేక మరికొందరు మదన పడుతున్నారు. గతంలో ఓ పాఠశాలలో మింగిన అమ్మఒడి డబ్బులు తిరిగి చెల్లించినట్లుగానే మేము ఇచ్చిన డబ్బులు మాకు సైతం తిరిగి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇలాంటి అవినీతి అధికారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల వర్గాలు కోరుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఈ అవినీతి అధికారిపై విచారణ వేగవంతం అయినట్లు గాను సంబంధిత ఆధారాలు అదికారులు సేకరిస్తున్నట్లు సమాచారం.

## బి.టి.ఆర్ పురంలో వైభవంగా చిన్న గంగమ్మ జాతర

### ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి



**తిరుపతి, జూన్ 25 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం, మంగళం పంచాయతీ, బి.టి.ఆర్ పురం, చిన్న గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు మంగళవారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా చిన్న గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సుధా రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో యువత టపాకాయలు కలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఆటో డి ఇద్దరి మృతి



**ధర్మపురి, జూన్ 25 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం బస్సు షెల్టర్ వద్ద మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ బస్సు స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు 8728 ట్రాలీ ఆటో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ట్రాలీ ఆటో నడుపుతున్న డ్రైవర్ హైదరాబాద్ కు చెందిన అన్వర్, గోదావరిఖనికి చెందిన అఫ్జల్ ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ,పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, ధర్మారం ఎస్సై టి.సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన ఇద్దరిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ పుప్పాల రవీందర్ రావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**వలిగొండ, జూన్ 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కాపర్తి మనోజ్ రంగారెడ్డి జిల్లా కందుకూరు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల/కళాశాల నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నేషనల్ రబ్బీ గేమ్ కు సెలెక్ట్ కావడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, తోటి విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పులివర్తి



**తిరుపతి, జూన్ 25 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ హాల్ లో చంద్రగిరి మండలం, నారావారిపల్లెకు చెందిన బొబ్బ చెంచులక్ష్మి, పురంధర్ నాయుడు ల కుమారుడు సందీప్, మౌనిక ల వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి వీరి కుమారుడు పులవర్తి వినీల్ వివాహానికి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




### బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**మధిర, జూన్ 25 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మధిర బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తను ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందడం జరిగిందని,ప్రజా తీర్పును గౌరవిస్తామని తెలిపారు.ఎన్నికలు పూర్తి అయ్యాయని ఇక రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీయడం బీజేపీ శ్రేణుల కర్తవ్యం అన్నారు.ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేయడం గర్వించ దగ్గ విషయమన్నారు.మోదీ రికార్డును చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ కూడా చేరుకోలేదని అయన గుర్తుచేశారు.జిల్లాలో నెలకొన్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో తమ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు.మధిరలో పలు రైళ్లను నిలిపేందుకు కేంద్ర మంత్రులతో మాట్లాడి హాల్టింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,పాపట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, నూతక్కి నరసింహారావు, గరికపాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలుపడం నేరమా..?

- నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా
- నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా?
- మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం.
- విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ మద్దతు
- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్



**ఖమ్మం, జూన్ 25 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకు, విద్యార్థుల చేత ఎన్నికైన స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ విద్యార్థి సంఘం నాయకులను ఎస్.ఎఫ్.ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం కోవడం దుర్మార్గమన్నారు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్.మంగళవారం పత్రికలకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.సస్పెన్షన్ కాబడ్డ విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన వారని సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడతాయన్నారు. ఇదే విశ్వ విద్యాలయంలో ఎనిమిదేళ్ళ కిందట రోహిత్ వేములను ఇదే రకంగా వేధించి యూనివర్సిటీ నుంచి వెలివేసి అతని హత్యకు యూనివర్సిటీ యాజమాన్యం కారుకులయ్యారని ఆరోపించారు. యూనివర్సిటీలో ఈ తరహా వేధింపులు సరికాదన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ ఇలాంటి దుర్మార్గపు చర్యలను ఖండించాలన్నారు. సస్పెండ్ అయిన విద్యార్థుల సస్పెండ్ ఎత్తివేయాలని లేనిపక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు డిమాండ్ చేశారు.

## చెత్తతో నిండుకున్న బాక్స్ డ్రెయిన్

### జెసిబితో తొలగించిన కార్పొరేటర్ రవి



**వరంగల్, జూన్ 25 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 40వ డివిజన్లోని బాక్స్ డ్రై న్ లో పేరుకుపోయిన చెత్త చేదరాన్ని మట్టిని జెసిబి, శానిటరీ సిబ్బంది తో మంగళవారం తొలగించడం జరుగుతుందని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. వర్షం కాలం రాకముందే వేసవి కాలంలో కార్పొరేషన్ ద్వారా పెద్దపెద్ద బాక్స్ డ్రైనేజీలో మట్టిని తొలగించడానికి ఇంజనీరింగ్ అధికారులు తగు ప్రణాళికలు రూపొందించే వారని అటువంటి ప్రణాళికలు ప్రస్తుతం కానరావడం లేదన్నారు వర్షం కురిసింది అంటే లోతట్టు ప్రాంతాలు జలమయమై ఇండ్లలోకి నీరు వస్తుందని అనేకమార్లు మేయర్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన పట్టించుకున్న వారు కరువైనారన్నారు డివిజన్లోని బాక్స్ డ్రైన్లలో ఇప్పటికీ చెత్తాచెదారం మట్టితో నిండి ఉందని ఆయన అన్నారు వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు నీటితో మునగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడే బాధలకు అధికారులు బాధ్యత వహించాలని తెలియ పరుస్తున్నాను డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ ఉర్సు హిందూ స్మశాన వాటిక కరీమాబాద్ ఆంజనేయ స్వామి దేవాలయం వెనుక వైపు కేవలం చెత్తాచెదారంను తొలగించడం జరిగిందని ఇంకా మట్టి అంతయు అందులోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న జవాన్ ప్రశాంత్ స్థానికులు వీర మల్లయ్య అశోక్ మల్లయ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలసిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చంద్రగిరి, జూన్ 25 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆయన సొంత నియోజక వర్గమైన చిత్తూరు జిల్లా కుప్పంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళ వారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కుప్పం లోని పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజీ హెలిప్యాడ్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని,తమ అధినేత నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే నానిని ఆప్యాయంగా పలకరించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు మాట ఇచ్చారు. ప్రస్తుత విజయం ఆరంభం మాత్రమేనని దీనిని మరింత దీర్ఘకాలం కొనసాగించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై వుండాలన్నారు..

## పాఠశాలలో చంద్రబాబు స్టిక్కర్ల ఏర్పాటు




**తిరుపతి, జూన్ 25 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను తీసేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్టిక్కర్లను బతికించారు. స్థానిక ఎర్ర మిట్ట 45వ వార్డు తుమ్మ వాయణ గుంట మున్సిపల్ పాఠశాలలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లను తొలగించి అఖండ మెజారిటీతో గెలుపొందిన కూటమి టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్టిక్కర్లను పాఠశాలలోనే మినరల్ వాటర్ ప్లాంట్ కు టిడిపి క్లస్టర్ ఇన్ చార్జీ మునిశేఖర్ రాయల్ కార్యదర్శి సత్తు మధుసూదన్ యాదవ్ 45వ డివిజన్ వార్డ్ టిడిపి బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సుబ్రహ్మణ్యం సుజాత, రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసి అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## లోక్ సభలో ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, జూన్ 25 (నిఘా న్యూస్):** ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళ వారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రెండో రోజున తెలంగాణ వారికి అవకాశం ఇవ్వగా ప్రమాణ స్వీకారం చేశారు. జై హింద్, జై తెలంగాణ, జై సంవిదాన్ (రాజ్యాంగం) అంటూ ముగించి అలోచింపజేశారు.

## అగ్నిమాపక కేంద్ర అధికారిగా బాలకృష్ణ



**మధిర, జూన్ 25 (నిఘా న్యూస్):** మధిర అగ్నిమాపక కేంద్రం అధికారిగా టి.బాలకృష్ణ మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అగ్ని ప్రమాద నివారణకు కృషి చేస్తానని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# దేశ చరిత్రలో చీకటి రోజు ఎమర్జెన్సీ

## జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవి కుమార్




**వరంగల్, జూన్ 25 (నిఘా న్యూస్):** వరంగల్ లోని దేశాయిపేట్ రోడ్ లో ఎమర్జెన్సీ చీకటిదినంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వీరులను, ఉద్యమకారులను సన్మానం చేశారు. అనంతరం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ 1977 మార్చి 21వరకు ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి ప్రతికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావులు, పాత్రికేయుల గొంతునొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలోనే 1975 జూన్ 25న ఒక చీకటి రోజుగా నిలిచిపోయింది. ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరతను, అశాంతి కారణంగా చూపుతూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారు. ఇదే రోజున ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు హేమాహేమీ నాయకులైన అటల్ బిహారీ వాజ్‌పేయి, మొరార్జీ దేశాయ్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్ లాంటి మరెందరో ప్రముఖులతో సహా లక్ష మందికి పైగా ప్రజలను నిర్బంధించి జైళ్లలో పెట్టారు. అంతేకాకుండా ఎన్నికలు వాయిదా వేయడం, ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను ఉక్కుపాదంతో అణచివేయడం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడంతో పాటు కొన్ని చట్టాలను ప్రభుత్వానికి అనుకూలంగా మార్చడం జరిగింది. 'ఎమర్జెన్సీ' అంటే ఇందిరా గాంధీకి ఒక పర్యాయపదంగా మారిపోయింది. 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ 1977 మార్చ్ 21 వరకు 21 నెలల పాటు అమలులో ఉంది. నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 ప్రకారం దేశంలో అంతర్గత అశాంతిని కారణంగా ఉటంకిస్తూ అధికారికంగా ఎమర్జెన్సీని జారీ చేశారని కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, ఆరూరి రమేష్, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, రాధారావు శివకుమార్, కాసు శిల్ప, ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా కార్యదర్శులు గడల కుమార్, బైరి శ్యాంసుందర్, పైర్థ ఆనంద్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, సుమన్ ఖాత్రి, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్, పలు మండల, డివిజన్ ల ఇన్చార్జిలు, అధ్యక్షులు, ఉద్యమకారులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ

## మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ



**రాజేంద్రనగర్, జూన్ 25 (నిఘా న్యూస్):** ఆర్పీలు డ్వాక్రా మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ అన్నారు. ఆర్.పి,లు డ్వాక్రా గ్రూప్ మహిళలు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ ను కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని అలాగే డ్వాక్రా గ్రూప్ భవన నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# గడువులోగా ఆస్తిపన్ను చెల్లించాలి

## రాజేంద్రనగర్ మున్సిపల్ డీసీ రవికుమార్




**రాజేంద్రనగర్, జూన్ 25 (నిఘా న్యూస్):** నిర్ణీత సమయంలోపు తమకు కేటాయించిన టార్గెట్ పూర్తి చేస్తూ ఆస్తిపన్ను వసూలు చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ టాక్స్ ఇన్స్పెక్టర్ బిల్ కలెక్టర్లతో సమావేశమై సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సర్కిల్ ప్రజలను ఉప కమిషనర్ రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# కెసిఆర్ ప్రోద్బలంతోనే ఎమ్మెల్యేల చేరిక

## బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ ఆరోపణ

**హైదరాబాద్, జూన్25 (నిఘా న్యూస్):** కేసీఆర్ కనుసన్నల్లోనే ఆ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు జరుగుతున్నదని బీజేపీ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆరే కాంగ్రెస్‌లోకి పంపిస్తున్నారని ఆరోపించారు. ఆరు నెలల్లో 11 సార్లు ఢిల్లీకి వెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. సీఎం ఢిల్లీలోనే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని సెటైర్ వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నా పాలనపై సీఎం రేవంత్ పట్టు సాధించలేదన్నారు. ఆరు నెలల కాలంలో మూకుమ్మడి బదిలీల పేరుతో ఐఏఎస్, ఐపీఎస్‌లను ట్రాన్స్?ఫర్ చేశారన్నారు. బదిలీలతో అధికారులు శాఖలపై పట్టు సాధించలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. హత్యలు, లైంగికదాడులు జరుగుతుంటే సమీక్షించే నాథుడే లేరని ్గర్ అయ్యారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం కొత్త ప్రయోగం చేస్తుందని విమర్శించారు. ఎమర్జెన్సీ విధించి 50ఏళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బ్లాక్ డే నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ

## అసలు రైతులకే భరోసా ఇవ్వాలని పలువురి అభిప్రాయం

**హైదరాబాద్,జూన్25(నిఘా న్యూస్):** తెలంగాణలో ఈ వానా కాలం సీజన్ నుంచి ప్రారంభించనున్న రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో మంగళవారం రాష్ట్రంలో 110నియోజకవర్గాల్లోని రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులు అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆ నియోజకవర్గాల్లోని క్లస్టర్ల నుంచి రైతులను రైతువేదికలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. చాలామంది రైతులు సన్న,చిన్నకారు రైతులకే రైతుబంధు అమలు చేయాలని, బడా రైతులకు చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందని తెలిపినట్లు సమాచారం. క్లస్టర్ల వారీగా సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు పథకం స్థానంలో 'రైతుభరోసా'ను అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'రైతుబంధు' నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో 'భరోసా'ను అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. రైతులు, వివిధ వర్గాలవారి అభిప్రాయాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా రైతుభరోసాపై నిర్ణయం తీసుకోవాలని ఇటీవలి మంత్రిమండలి సమావేశం తీర్మానించింది. అర్హులకు మాత్రమే ప్రజాధనం అందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతుభరోసా విధివిధానాలను ఖరారు చేయనుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సూచనలను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేస్తామని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన పేదలకే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలుపై భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, వీటిని పారదర్శకంగా, ఆదర్శంగా అమలుచేయాలన్న ఉద్దేశంతోనే ఆలస్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని భారాస శ్రేణులకు హితవు పలికారు.

# నేడు స్కూళ్ల బంద్‌కు ఎబివిపి పిలుపు

**హైదరాబాద్,జూన్25(నిఘా న్యూస్):** ప్రైవేటు బడుల్లో ఫీజులను నియంత్రించాలని, సర్కారు బడుల్లో వసతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం స్కూళ్ల బంద్‌కు ఎబివిపి విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. సర్కారు బడుల్లోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాల దృష్టికి అనేక సార్లు తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా, ఆయా మేనేజ్?మెంట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు.

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పాటించలేదు

## రాహుల్ డిప్యూటి ప్రతిపాదనలపై చర్చ

**న్యూఢిల్లీ,జూన్25(నిఘా న్యూస్):** లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఓం బిర్లా ఏకగ్రీవంగా ఎన్నికవుతారని అంతా భావించారు. కానీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తమ స్పీకర్ అభ్యర్థిగా కె.సురేశ్‌ను బరిలో దింపింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఆ పదవికి రేపు ఎన్నిక జరగనుంది. అయితే లోక్‌సభ స్పీకర్ పదవి మీరు తీసుకోండి.. డిప్యూటీ స్పీకర్ పదవి మాత్రం ప్రతిపక్షానికి కేటాయించి పాత సంప్రదాయాన్ని కొనసాగించడంటూ బీజేపీ పెద్దల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపాదన చేశారు. రాహుల్ చెబుతున్న ఈ పాత సంప్రదాయంపై రాజకీయ వర్గాల్లో ఓ ఆసక్తికర చర్చ అయితే వాడి వేడిగా నడుస్తుంది. దీనిపై కొందరు అధికార పార్టీ ఎంపిలు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పాలిత లేదా ఇండియా కూటమి పాలిత రాష్ట్రాల్లో ఈ సంప్రదాయం ఎందుకు కొనసాగించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే బీజేపీ పెద్దల ముందు రాహుల్ గాంధీ పెట్టిన ఈ 'సంప్రదాయం' ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రంలో కానరావడం లేదనే ఓ చర్చ వైరలవుతుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, కేరళ అసెంబ్లీలలో అధికార పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలే స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లుగా కొనసాగుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలు తెలంగాణ, ఝార్ఖండ్‌లలో స్పీకర్‌గా ఆ పార్టీ వారే ఎన్నికయ్యారు. మరోవైపు ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్లు లేక పోవడం గమనార్హం. అలాగే పంజాబ్, ఢిల్లీలలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు ఇద్దరు అధికార పార్టీకి చెందిన వారేనన్న విషయం అందరికీ తెలిసిందే. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో సైతం స్పీకర్, డిప్యూటీ స్పీకర్లు ఇద్దరు హస్తం పార్టీకి చెందిన వారే కొనసాగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతున్న పాత సంప్రదాయం 'ఇండియా కూటమి' ఎలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడా లేదనే ఓ చర్చ సైతం హాట్ హాట్‌గా కొనసాగుతుంది.

# ఫ్లైయాష్ తరలింపులో అక్రమాలు

## దేవుడి ముందు పొన్నం ప్రమాణం చేయాల్సిందే

## ఇంట్లోనే ప్రమాణం చేసి సవాల్ చేసిన పాడి కౌశిక్ రెడ్డి

**కరీంనగర్,జూన్25(నిఘా న్యూస్):** మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డాడంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ముందుగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని పేర్కొంటూ తడి బట్టలతో దేవుడి ఫొటో ముందు పాడి కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. తాను ఎక్కడా ఒక్క అవినీతి చేయలేదని.. చేసే అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాలు విసిరారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ఫ్లైయాష్ తరలింపు, ఓవర్‌లోడ్ లారీల నుంచి డబ్బులు తీసుకోలేదని దేవుడి మీద ప్రమాణం చేయాలన్నారు. ఒకవేళ నువ్వు రాకపోతే అన్ని స్కామ్‌లు చేసినట్లు, అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఒప్పుకున్నట్లేనని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇటీవల కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు స్పందించారు. కౌశిక్ రెడ్డి ఎలాంటి అవినీతి చేయకపోతే చెల్పూరు హనుమాన్ టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. ఈ సవాలును స్వీకరించిన కౌశిక్ రెడ్డి ఇవాళ చిల్పూరు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కౌశిక్ రెడ్డిని వీణవంకలోనే హౌస్ అరెస్టు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. ఈ క్రమంలో వీణవంకలోని తన ఇంట్లోనే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేసి తన నిజాయతీని రుజువు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఇటీవల కంగ్రెస్ నేత ప్రణవ్ కౌంటర్ ఇచ్చారు. చెల్పూరు హనుమాన్ టెంపుల్ దగ్గరకు రావాలని సవాలు విసిరారు. ఈ సవాలును పాడి కౌశిక్ రెడ్డి స్వీకరించారు.

# నగదును రెట్టింపు చేస్తామని బురిడీ

## ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

**నల్లగొండ,జూన్25(నిఘా న్యూస్):** నగదును రెట్టింపు చేస్తామని మోసం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా చందనపల్లి గ్రామంలో ఈ నెల 22న ఆర్ఎంపీ వైద్యుడు శ్రీరామోజు రామాచారిని ముఠా సభ్యులు కలిశారు. మీ దగ్గర ఉన్న నగదు రెట్టింపు చేస్తామని నమ్మించారు. కాగా, బీహార్ రాష్ట్రానికి చెందిన రామ్ నరేష్ యాదవ్ గతంలో చందనపల్లి గ్రామంలో తాపీ మేస్త్రీగా పని చేసాడు. ఆ సమయంలో చందనపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామోజు రామాచారి ఇల్లును కట్టడంతో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. దీంతో వారి మాటలు నమ్మాడు. రామాచారి వద్ద నుంచి రూ.33లక్షలు తీసుకొని ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు.

బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నల్లగొండ రైల్వే స్టేషన్‌లో బీహార్‌కు చెందిన నిందితులు సిరాజ్, నరేష్ యాదవ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.24 లక్షలు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ఆఫ్తాబ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సదుపాయాలు కల్పించాలి




- నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి
- పిడిఎస్ యు ఆధ్వర్యంలో హనుమకొండ డిఇఓ డాక్టర్ ఎం.డి.అబ్దుల్ హై కి వినతిపత్రం

**వరంగల్, జూన్ 25 (నిఘా న్యూస్):** ప్రభుత్వ విద్య సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం నిర్వహిస్తున్నదని పి.డి.ఎస్. యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పిడిఎస్ యు. ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ డిఇఓ. డాక్టర్ ఎం.డి అబ్దుల్ హై కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమై 15 రోజులు కావోస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా మారిందని,దళిత, గిరిజన, బడుగు, బలహీన పేద వర్గాల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేక ,బాత్రూం, లెట్ రూమ్స్ వంటి సౌకర్యాలు లేక, సరిపడ ఉపాధ్యాయులు లేక, స్కూలు శుభ్రం చేసే స్కావెంజర్లు లేక ప్రభుత్వ విద్యా వ్యవస్థ కుంటుపడుతున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరిపడా పాఠ్య, నోట్ పుస్తకాలు, టై, బెల్టు, షూస్ సకాలంలో పూర్తిస్థాయిలో అందించకపోవడంతో అనేక అవస్థలు పడుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని, అన్ని స్కూల్స్‌లో స్కావెంజర్లను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు, ఫ్యాన్స్, లైబ్రరీ, బాత్రూమ్స్, లెట్రూమ్స్ సౌకర్యాన్ని కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు నర్సయ్య, పి.రాజ్ కుమార్, ఉదయ్, ఏం.రమేష్, అనిల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వట్టి నాగుల పల్లిలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**రాజేంద్రనగర్, జూన్25 (నిఘా న్యూస్):** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాటిని కనుగొని పరిష్కారం చూపడం జరుగుతుందని నార్సింగి మున్సిపల్ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ యాదమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డితో కలిసి వట్టినాగుల పల్లి 1వ వార్డులో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి, అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చాడు. అనంతరం బ్లూ క్రాస్ వారికి వీధి కుక్కలను పట్టించడం జరిగిందన్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం ఇంజనీరింగ్ విభాగం అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయోధ్య గర్భగుడిలో లీకేజీ నిజమే

## పై అంతస్తు పూర్తయితే సమస్య ఉండదన్న చైర్మన్

**అయోధ్య,జూన్25(నిఘా న్యూస్):** అయోధ్య రామమందిరం గర్భగుడిలోకి పైకప్పు నుంచి నీరు కారుతున్నట్టు.. ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించిన క్రమంలో దీనిపై ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్ర స్పందించారు. లీకేజీ నిజమేనని అంగీకరించిన ఆయన..దీనికి డిజైన్ సమస్యలు కారణం కాదని వెల్లడించారు. ప్రస్తుతం నేను అయోధ్యలోనే ఉన్నాను. మొదటి అంతస్తు నుంచి వర్షం నీరు కారడాన్ని చూశాను. గురుమండపం నుంచి ఆకాశం కనిపిస్తుంది. శిఖర నిర్మాణం పూర్తయితే అది కవర్ అవుతుంది. ప్రస్తుతం మొదటి అంతస్తు నిర్మాణ పనుల్లో పురోగతి ఉంది. ఒకసారి ఆ పనులు పూర్తయితే అక్కడి పైపులు అన్ని మూసివేస్తాం. అలాగే గర్భగుడిలో ఎలాంటి డ్రైనేజీ తరహా నిర్మాణం లేదు' అని వెల్లడించారు. మొత్తం ఆలయ నిర్మాణ పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. శనివారం రాత్రి భారీ వర్షం పడటంతో లీకేజీ సమస్య బయటపడిందని, నీరు సరిగ్గా రామ్‌లల్లా విగ్రహానికి ఎదురుగా పూజారి కూర్చునే, వీఐపీలు దర్శనం చేసుకునే చోట కారుతోందని సత్యేంద్రదాస్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆలయ ప్రాంగణం నుంచి వర్షపు నీరు పోయేందుకూ సరైన ఏర్పాట్లు లేవని.. ఈ సమస్యపై ఆలయ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ ఏడాది జనవరి 22న రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను వైభవంగా నిర్వహించిన సంగతి తెలిసిందే.

# రేవంత్‌రెడ్డివి గోబెల్స్ ప్రచారాలు

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత వినోద్

**హైదరాబాద్,జూన్25(నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ గోబెల్స్ ప్రచారాలు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ ఊరుకోం అని రేవంత్‌ను వినోద్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సైనిక్ స్కూల్ కోసం కేసీఆర్ ఎంతో ప్రయత్నించారు. కేసీఆర్ రాసిన లేఖలన్నీ ఇప్పటికీ ఉన్నాయి. సైనిక్ స్కూల్ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కేంద్రం షరతులు పెట్టింది. రేవంత్ రెడ్డి మాపై నిందలు వేయడం దుర్మార్గం. నిరుద్యోగులను రెచ్చగొట్టి ఓట్లు దండుకున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోం. సైనిక్ స్కూల్ కోసం కొట్లాడాం.. సాధించాం. డిఫెన్స్ భూముల కోసం కేటీఆర్ ఎంతో శ్రమించారు. మా కృషితో వచ్చిన భూములను మీ గొప్పలుగా చెప్పుకున్నారు. మేం చేసిన శ్రమంతా మినిట్స్ బుక్స్‌లో ఉంటుంది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# కేశోరామ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ విజయం

## కెసిఆర్, కెటిఆర్‌లను కలిసిన కౌశిక్ హరి

**హైదరాబాద్,జూన్25(నిఘా న్యూస్):** రామగుండం కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్యానల్ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్యానల్ అధ్యక్షులు కౌశిక్ హరి కుటుంబ సభ్యులు పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిశారు. సిరిసిల్ల, సిద్దిపేట ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావును కూడా కౌశిక్ హరి కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, కేటీఆర్ కౌశిక్ హరికి శుభాకాంక్షలు తెలిపారు. బసంత్ నగర్‌లోని కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్ హరితో పాటు ఆయన ప్యానల్ ఘనవిజయం సాధించింది. మొత్తం 788 ఓట్లు పోలవగా కౌశిక్ హరి ప్యానల్‌కు 418, బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్‌కు 351, దేవీ లక్ష్మీనరసయ్య ప్యానల్‌కు 1, నరేష్‌కు 9 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 7 ఓట్లు చెల్లలేదు. కౌశిక్ హరి ప్యానల్ గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. పటాకులు కాల్చి స్వీట్లు పంచి పెట్టి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు.

## ట్రాక్టర్‌తో సహా... కానిస్టేబుల్‌ను

# చెరువులోకి తోసిన డ్రైవర్

- పోలీస్ కానిస్టేబుల్‌పై ఇసుక మాఫియా దారుణం
- పోలీస్ కానిస్టేబుల్ పరిస్థితి విషమం
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు



**ముస్తాబాద్, జూన్ 25(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన పెంటం చందు అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు అభ్యంతరం చెబుతారో ఏమో అని కరీంనగర్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదే విష యంపై గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముస్తాబాద్ ఎస్.ఐ ఆధ్వర్యంలో గూడెంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. అదే సమయంలో అర్థ రాత్రి పూట ఇదే మండలం రామలక్ష్మణ పల్లెతో పాటు మరో గ్రామానికి చెందిన అయిదు ట్రాక్టర్లు ఇసుకను నింపుకొని ముస్తాబాద్ వెళ్ళే క్రమంలో అక్కడ పోలీస్ బందోబస్తు ఉన్న బ్లూ కోర్టు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో అయిదు ఇసుక ట్రాక్టర్‌లు బ్లూ కోర్టు కానిస్టేబుల్ సత్యనారాయణకు తారస పడగా పికెటింగ్‌లో ఉన్న ఎస్.ఐకి సమా చారం ఇవ్వగా ట్రాక్టర్ల వద్దకు వచ్చిన ఎస్.ఐ బ్లూ కోర్టు కానిస్టేబుల్ సత్యనారాయణను రామ లక్ష్మణపల్లె కు చెందిన ఓ ఇసుక ట్రాక్టర్ పై ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తీసుకు రావాలని చెప్పినట్లు సమాచారం. ఎస్ఐ ఆదేశాల మేరకు సదరు కానిస్టేబుల్ ట్రాక్టర్ పై కుర్చోగా ట్రాక్టర్ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా కానిస్టేబుల్ తో సహా ట్రాక్టర్‌ను నామాపుర్ చెరువులో తోసి వేశాడని విశ్వసనీయ సమాచారం. సత్యనారాయణ అనే కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు కాగా అతడిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం పోలీసులు హైదరాబాద్ కు తరలించారు.

# అంబేద్కర్ భరోసా పథకాన్ని అమలు చేయాలి




- దళితుల రక్షణపై అసెంబ్లీలో చర్చించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హన్మకొండ, జూలై 25 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం (భరోసా) పథకాన్ని వెంటనే అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా దళితుల, సమగ్ర అభివృద్ధి, రక్షణలపై చర్చిం చాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యాక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో డిబిఎఫ్ ఆధ్వ ర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ళలో జరిగిన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని 12లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీగానే మిగిలిపోయింద న్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకానికి వేంటనే మార్గదర్శకాలు రూపొందించి రాష్ట్రం లోని ప్రతి దళిత కుటుంబానికి ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్లను 18శాతం పెంచుతామని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ను విభజించి ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక కమీషన్ ను ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టు కోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరగుతున్న దాడులు దౌర్జన్యాలను, హత్యలు, అత్యాచా రాలను అరికట్టి,చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత,జిల్లా సహాయ కార్యదర్శి పోలేపాక మల్లేశం, న్యాయవాది కలకొటి మహేందర్, డిబిఎఫ్ జిల్లా నాయకులు అయిలయ్య,రాజు,సురేందర్ క్రాంతి, సామాజిక కార్యకర్త కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై...

# ఐఎంసీ డాక్టర్ల దాడులు ఆపాలి

- గ్రామాల్లో ఆర్ఎంపీలే ఆపద్బాంధవులు
- ఆర్ఎంపి లపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి
- సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి



**కారేపల్లి, జూన్ 25 (నిఘా న్యూస్):** సమాజంలో ఒకరో ఇద్దరో గ్రామీణ వైద్యులు చేసిన తప్పిదాలకు గ్రామీణ వైద్యుల వ్యవస్థని ఐఎంసి డాక్టర్లు దాడులు చేసి నిర్మిలించాలను కోవడం సరైన పద్ధతి కాదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటాచారి అన్నారు. సోమ వారం వెంకటాచారి మండల కేంద్రమైన కారే పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని కొందరు గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల బృందాలు తనిఖీలు చేసి ఆర్ఎంపీలను భయభ్రాంతులకు గురి చేయటం తగదన్నారు. మారుమూల ప్రాంతా లలో పని చేస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేశారు. ఎంతో డిమాండ్ అభివృద్ధి చెందిందని చెబుతున్న నేతలు మారుమూల గ్రామాలలో పేదలకు వైద్యం అందించే విషయంలో ఇంకా వెనకడుగు వేయటం సరైంది కాదన్నారు. ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామీణ వైద్యుల పక్షాన జీవో విడుదల చేసి ఆర్ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## బోనాల నిధుల కోసం దరఖాస్తు చేయండి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, జూన్ 25( నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటా యింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో దరఖాస్తు పత్రాలు ఈవోకు అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆశాడ బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

# జూన్28 నుండి సహజ యోగ మహోత్సవాలు

### గోడ పత్రికను విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షులు గౌరు కృష్ణ




**శేరిలింగంపల్లి, జూన్ 25 (నిఘా న్యూస్):** 28నుంచి 30వరకు సహజ యోగా మహోత్సవాలు నిర్వహించను న్నట్లు సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం అందుకు సంబం ధించిన గోడ పత్రికను సభ్యులతో కలిసి ఆయన చందానగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భముగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి మనిషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతతను, ఆనందాన్ని అందించ టానికి, హైదరాబాద్ రియలైజేషన్ టూర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రోగ్రాం జూన్ 28 నుండి 30 వరకు నిర్వహించనున్నట్లు సుమారు 500 మంది ప్రతినిధులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు,విదేశాల ప్రతినిధులు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సహజయోగా పరిచయ కార్యక్రమాలు , స్ట్రెస్ మానేజ్ మెంట్ సెషన్స్‌ని వివిధ కళాశాల, పాఠశాలలో నిర్వహించబోతున్నామన్నారు. సాయంత్రం మెగా సహజయోగ పరిచయ, సంగీత కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమాలు సరూర్ నగర్ ఇండోర్ స్టేడీయంలో జూన్ 28న, నిజాంకాలేజ్ గ్రౌండ్స్ లో జూన్ 29న, 30న పీజేఆర్ స్టేడియం చందానగర్ లో సాయంత్రము 5 గంటలకు నిర్వహించబోతున్నారన్నారు.

# శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ భూముల కబ్జా

### గాడ్చంద గ్రామాన్ని సందర్శించి పరిశీలించిన ఆర్డీఓ



**నిర్మల్/లోకేశ్వరం, జూన్ 25 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండలంలోని గాడ్చంద గ్రామంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ భూములను కొందరు అక్రమించి విక్రయిస్తున్నారని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు ఫిర్యాదు చేసారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం భైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకుంటామని సమస్య పరిష్కారం అయేంత వరకు గ్రామస్తులు సమన్వయము పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# గుప్త నిధుల పేరుతో 15 లక్షలు స్వాహా

### సినీ పక్కిలో అరెస్టు చేసిన పోలీసులు

**పాలకుర్తి, జూన్ 25 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా కొడకండ్ల కుటుంబా మండల కేంద్రంలో గుప్తనిధుల పేరుతో ఓ కుటుంబంను భయభ్రాంతులకు గురిచేసి 15లక్షల రూపాయలను వసూలు చేసిన గుప్త నిధుల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు జ్యోతిష్యం పేరుతో భయభ్రాంతులకు గురిచేసి లక్షలు వసూలు చేసిన ముఠా బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసి గుప్తనిధుల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు. వారి వద్ద నుండి 15లక్షల రూపాయలు.540వెండి రేకు బిళ్ళలు.76బంగారు రేకు బిళ్ళలు.రెండు కార్లు స్వాధీనం చేసుకుని ఇద్దరుని అరెస్టు.మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అని వివరాలు వెల్లడించిన డీసీపీ రాజమహేంద్ర నాయక్, విలేకరుల సమావేశంలో ఏసిపి అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బందిని అభినందించారు.



## న్యాయం కోసం న్యాయవాది పోరాటం

- తప్పుడు పత్రాలతో భూకబ్జాకు యత్నం
- గోపాల్ పేట్ పోలీసులపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన న్యాయవాది



**వనపర్తి, జూన్ 25(నిఘా న్యూస్):** తన స్వంత భూమిని కబ్జా చేయాలనే దురుద్దేశంతో కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ రికార్డులను తారుమారు చేయించారని, వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని గోపాల్ పేటకు చెందిన బాధితుడు, సీనియర్ న్యాయవాది వి.రంజిత్ చరణ్ కుమార్ ప్రజావాణిలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో సర్వేనెంబర్ 56లో ఆరు ఎకరాల 38 గుంటల భూమిని గోపాల్ పేటకు చెందిన కొందరు తప్పుడు పత్రాలను సృష్టించి మండల రెవెన్యూ కార్యాలయం నందు రికార్డులను రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారుల అండ దండలతో రికార్డులను మార్చారని తెలిపారు. అందుకు సంబంధించి క్రైమ్ నెంబర్ 145 బై 2017 ద్వారా దర్యాప్తు చేయించాలని అప్పటి ఎస్పీని కోరగా, అందుకు సంబంధిత పోలీసు అధికారులు నిజ నిర్ధారణ చేయకుండా రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు రిపోర్టును అందించారని ఆయన వివరించారు. విచారణ చేసిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకోని మళ్లీ విచారణ చేయించి అట్టి రిపోర్టును కోర్టుకు సమర్పించాలని ఆయన కోరారు. ఇందుకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆయన కోరారు.

## ఉద్యోగం రాలేదని విషం తాగిన వ్యక్తి మృతి



**చంద్రగిరి, జూన్ 25 (నిఘా న్యూస్):** పాకాల మండలం వల్లివేడు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి మామిడి తోటలో మంగళవారం చిత్తూరు జిల్లా సదుం మండలం సదుం గ్రామానికి చెందిన ఎం.వెంకటరమణ(25) సంవత్సరములు అతను బిఎస్సి అగ్రికల్చర్ చదువుకొని ఉద్యోగం రాలేదని తీవ్ర మనస్తాపం చెందాడు.అతని మోటార్ సైకిల్ పై మోనోక్రోటా పాస్ పాయిజన్ బాటిల్ తీసుకొని వచ్చి మామిడి తోటలో ఎవరూ లేనందున విషం తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఉప్పల్, జూన్25 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డిపి ఈఓ సూచనల మేరకు ఏఈ ఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణలో సోమవారం రాత్రి ఎస్హెచ్ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఆంధ్ర ఒరిస్సా బార్డర్‌లో ఉన్న సీలేరు నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్‌లో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని బీఈఎల్ సర్కిల్ వద్ద గంజాయిని అమ్మకాలు జరుపుతు న్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తిని పట్టుకున్నారు.

అతడిని అదుపులోకి తీసుకోగా కమతం జాన్ బాబు మల్లాపూర్ లో ఉంటున్న ఆతడి వద్ద తనిఖీ చేయగా 1.56 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చెయ్యడం జరిగింది. ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. ఓంకార్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రీనివాసులు, పి.నరేష్ రెడ్డి ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూధాన భూమిని కాపాడాలని విజ్ఞప్తి

**అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 25(నిఘా న్యూస్):**

అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని తారమతిపేట్ గ్రామం భూధాన్ భూమిలో ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చిన సంబంధంలేని గ్రామ పంచాయితీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకొని భూదాన భూమిని కాపాడాలని మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రవీందర్ దత్తుకు మేమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ తారమాతి పేట్ గ్రామం భూధాన్ భూమి సర్వే నెం. 215,216,217లో గ్రామ పంచాయతీకి ఎటువంటి సంబంధం లేని గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్ ఇల్లు కట్టుకోవడం కోసం డబ్బులు తీసుకొని పర్మిషన్ ఇవ్వడానికి వీరికి ఏమి హక్కు ఉందని అన్నారు. అక్రమంగా సంబంధం లేని భూమి మీద ఇల్లు కట్టుటకు పర్మిషన్ ఇచ్చిన గ్రామ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని, మాజీ సర్పంచ్ పైన క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భూదాన భూమిలో అక్రమంగా అక్రమ దారులు కబ్జా చేయాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని భూమిని రక్షించి రైతులు సాగు చేసుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండె శివకుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com